# లీసా ఇండియా – పాఠకుల సర్వే ఫలితాలు – 2013

లీసా ఇండియా అన్నది, లీసా (బయటి పెట్టుబడి తక్కువ పెట్టి చేసే సుస్థిర వ్యవసాయం) ఆచరణ పద్ధతులను అవలంబించడాన్ని ప్రోత్సహించడం ద్వారా జీవావరణ వ్యవసాయానికి దోహదపడే త్రైమాసిక పత్రిక. అంతర్జాతీయ లీసా పత్రికకు అనుబంధంగా మొదలైన లీసా ఇండియా పత్రిక *1999* మొదలుకుని స్వతంత్రంగా వెలువడుతోంది. ఇంగ్లీషు భాషలో వెలువడిన భారతీయ పత్రికగా లీసా ఇండియా పత్రిక దాదాపు *800* మంది పాఠకులతో మొదలై, ప్రస్తుతం ప్రింట్ మరియు డిజిటల్ రూపంలో దాదాపు *7000* మంది పాఠకులకు చేరుతోంది.

తెలుగులో లీసా ఇండియా పత్రిక *2010* నాటినుండి సంవత్సరానికి రెండు సార్లు ప్రచురింపబడుతోంది. ఈ పత్రిక ముఖ్యంగా రైతులకు, గ్రామాలలో పనిచేసే అభివృద్ధి కార్యకర్తలకు చేరుతోంది. ఈ పత్రిక ప్రచురణకు మిసెరియార్ సంస్థ తోడ్పాటు అందిస్తోంది. తెలుగు సంచిక ప్రారంభించి *4* సంవత్సరాలు కావస్తోంది కాబట్టి, ఈ పత్రిక యొక్క ఉపయుక్తత గురించి తెలుసుకోవడానికి ఇది తగిన సమయం అని మేము భావిస్తున్నాము.

ఈ రీడర్స్ సర్వే (పాఠకుల అభిప్రాయ సేకరణ), ఆగస్టు *2013* జరిగింది. సరళమైన, వారి వారి అభిప్రాయాలను కొంత విపులీకరించి చెప్పే వెసులుబాటు ఉన్న రెండు పేజీల క్వశ్చనియర్లు పంపడం జరిగింది. పాఠకుల స్పందన చాలా ప్రోత్సాహకరంగా ఉంది. దాదాపు *4%* మంది మా సర్వేలో పాల్గొన్నారు. వారికి మా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ సర్వే ఫలితాలు క్లుప్తంగా ఈ దిగువన పొందుపరిచాము.

## సర్వేలోని ముఖ్యాంశాలు

- పాఠకులందరికీ లీసా ఇండియా పత్రిక, ముఖ్యంగా ప్రత్యామ్నాయ వ్యవసాయం మరియు క్షేత్రస్థాయిలోని అనుభవాల గురించిన సమాచారం, ఎంతో ఆసక్తికరంగా ఉన్నట్లు సర్వే ఫలితాలు తెలియచేశాయి.
- సర్వేలో పాల్గొన్న వారిలో 97% మంది, లీసా ఇండియా పత్రికలోని సమాచారం తమకు అనేక విధాల ఉపయోగపడుతున్నట్లు తెలిపారు.
- సర్వేలో పాల్గొన్న వారిలో మూడింట రెండు వంతుల మంది ఈ పత్రికను రైతులకు, ప్రభుత్వేతర సంస్థలకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తున్నారు.
- మూడింట ఒక వంతు మంది ఈ పత్రికలోని సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ఆచరిస్తున్నారు.
- సర్వేలో పాల్గొన్న వారిలో అయిదింట ఒకటవ వంతు మంది పత్రికలోని సమాచారాన్ని శిక్షణా కార్యక్రమాలకొరకు వినియోగించారు.
- మూడింట రెండు వంతుల పైగా పాఠకులు పత్రికలోని సమాచారాన్ని రైతులతోను, సమావేశాలలోను పంచుకుంటున్నారు.

### సర్వేలో పాల్గొన్న వర్గాలు




## ఎందువలన లీసా ఇండియా ఆసక్తికరంగా ఉంటుంది?

సర్వేలో పాల్గొన్న వారందరూ లీసా ఇండియా పత్రిక ఆసక్తికరంగా ఉంటుందన్న భావం వ్యక్తం చేశారు.

లీసా ఇండియా పత్రిక ప్రత్యామ్నాయ వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తుందని 85% మంది, క్షేత్రస్థాయి సమాచారాన్ని అందించడంవలన ఆసక్తికరంగా ఉంటుందని 29% మంది భావించారు.

### లీసా ఇండియా పత్రిక ఆసక్తికరంగా ఉండడానికి గల కారణాలు



## లీసా ఇండియా పత్రిక ఎలా ఉపయోగపడుతోంది?

పత్రికలోని విషయాలు తాము ఎలా ఉపయోగించుకుంటున్నదీ 97% మంది తెలిపారు.

లీసా ఇండియా పత్రికను ఎక్కువగా శిక్షణా కార్యక్రమాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు – 60% మంది తాము ఈ పత్రికను రైతులకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తున్నామన్నారు, 41% మంది ప్రభుత్వేతర సంస్థ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తున్నామని అన్నారు. 20% మందికి పైగా ఈ పత్రికను సంప్రదింపుకు ఉపయోగిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఆచరణ పద్ధతులు అవలంభించడం వంటి ఆచరణాత్మకమైన విధానానికి ఈ పత్రికలోని విషయాలు ఉపయోగపడుతున్నాయని 32% మంది తెలిపారు.

### ఎలా ఉపయోగపడుతోంది




## లీసా విస్తరిస్తోంది

ఒక విశేషమైన విస్తరణ ప్రభావం కనిపిస్తోంది.

దాదాపు 93% మంది ఈ పత్రికలోని విషయాలను సమావేశాలలోను, శిక్షణా కార్యక్రమాలలోను, వర్క్షాపుల్లోను ఇతరులతో పంచుకున్నారు. 24% మంది వ్యక్తిగతంగాను, చిన్న చిన్న సమావేశాలలో, శిక్షణా కార్యక్రమాలలో, లేదా నలుగురూ కూడినప్పుడు 1–50 మందితో పంచుకోగా, 12% మంది తాము ఈ పత్రికలోని విషయాలను రైతు సదస్సులలో 50–100 మంది వరకూ రైతులతో పంచుకున్నామని చెప్పారు.

## పాఠకుల అభిప్రాయాలు

- లీసాకు మా ధన్యవాదాలు. ఎంతో సమాచారాన్ని అందిస్తున్న మీకు మేము కృతజ్ఞులం. శిక్షణ పొందిన గ్రామస్థుల చేత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తే బాగుంటుంది. –సి **హెచ్. మధు, రైతు, అనంతపల్లి**
- మీరు వ్యవసాయం, మహిళా సంఘాలు, జీవనోపాధులకు సంబంధించి మంచి వ్యాసాలు ప్రచురిస్తున్నారు. – **బి. మహేష్, అభివృద్ధి కార్యకర్త, గాజులపల్లి గ్రామం, కళ్యానదుర్గ**
- వ్యవసాయానికి సంబంధించిన అన్ని వ్యాసాలు బాగున్నాయి. – **ఎం. శ్రీనివాసులు, అభివృద్ధి కార్యకర్త, తిరుపతి.**
- ఈ పత్రికలో చదివిన పద్ధతులను అర్థంచేసుకుని మేము మా పంటలను చీడపీడలనుండి రక్షించుకుంటూ సాగు చేసుకోగలుగుతున్నాము. – **శ్రీ కురమాన తవిపైయ్య, రైతు, అక్కులపేప గ్రామం , ఆముదాలవలస.**

LEISA India, AME Foundation, # 204, 100 Feet Ring Road, 3rd Phase,
Banashankari 2nd Block, 3rd Stage, Bangalore – 560085; E-mail: leisaindia@yahoo.co.in
www.leisaindia.org; www.amefound.org